The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

సంవత్సర చందా రూ॥ ౬
అర్ధ సం॥ ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

హైదరాబాదు దక్కన్
Golconda Patrika. Hyderabad, Dn.

ఒకవారము తరువాత పాత ప్రతికి కోరిన వెలకు పరిమితి లేదు.

సంపుటము ౬ | శా. శ. ౧౮౫౪ అంగీరస నామ సం॥ర భాద్రపద బ॥ ౯ శనివారము 24-9-32 | సంచిక ౪౦

ఆత్మార్పణము

"మా తండ్రిపని మేము చేయవలయునని మీ రెరుగరా"?

క్రీస్తుమహాశయుని బాల్యావస్థయందు ఏదో పనుల తో తమ దేవాలయమునకు పండుగకుపోయి యూదులతోను శాస్త్రులతోను వాదనలు సలుపుచు గుడియందుండిపోయెను? వారితల్లియైన మరియమ్మ వెదకుచువచ్చి తనబిడ్డయైన క్రీస్తును చూచి శ్రమయిచ్చినందులకు వగచి, ప్రశ్నింపగా, క్రీస్తు యిట్లు చెప్పెను. అమ్మా నేను నా తండ్రిపని చేయవలయునని మీ రెరుగరాయని బదులుచెప్పెను. అట్టి సమాధానమునే మేము దాక్షిణాత్యులకు యివ్వవలసిన తరుణము ఆసన్నమైనది. దక్షిణభారత చరఖాప్రచార సంఘము ఖాదీప్రచారమునకు మాత్రమే జేయ సంకల్పించినను గాంధీమహాత్ముని ప్రాయోపవేశ వ్రతవిధానముచే అస్పృశ్యతా నివారణమునుగూర్చి ప్రచారము జేయుటకును, మహాత్మునితో పాటు నిరశనవ్రతమును సక్రమముగ పాటించి వ్యాగ్రూపమున సూత్రయజ్ఞమునుగూర్చియు ఖాదీవస్త్రధారణావశ్యకతనుగూర్చి ప్రచారముజేయ సంకల్పించియున్నాము. సభ్యులలో ఈక్రింద సంతకములు జేసిన మేము గాంధిమహాత్మునితో పాటు పంచమోద్ధరణ కొరకును, దేశహితము కొరకు ప్రాయోపవేశ వ్రతము ను పాటింపబోయిన మహాత్ముని తండ్రిగను, గురువుగను, నాయకునిగను భావించుచున్నామని చెప్పుకొనదగ్గిన యోగ్యత మీకు యెల్లరుకుండ గలదు! అందుచే మేము మాయథాశక్తిగా మహాత్ముని సేవించి భావప్రపంచమున నిష్కామకర్మచే మహాత్ముని ఆత్మశక్తిని ఆరాధించి మా ఆత్మను వారిపాదపద్మముల సాన్నిధ్యమున బలిదానము జేయ త్రికరణశుద్ధిగ దీక్షను ౨౦ వ తేదినుండి మహాత్మునితో బాటు ప్రారంభించుటకు ప్రమాణము జేయుచున్నాము. దాక్షిణాత్యులకు మా అహంకార మమకారములు ఈ పరిచర్యయందు

శాసించవలె మా నిశ్చలభక్తి విశ్వాసములు అత్యార్పణ పరాయణత్వము, అస్పృశ్యతా నివారణయందు మాకున్న కార్యతత్పరత దేశీయ సోదర సోదరీమణులను కూడ ఈ ప్రపంచభార నిర్వహణకు యథాశక్తిగ త్యాగముచేయ బురిగొల్పగాక. ఈ వ్రతమును మహాత్ముడు స్వీకరించి మాకృషి సఫలవంతి నగునట్లు ఆశీర్వదించుగాక మా కార్యాలయం తరపున ప్రతవసమాప్తియగువరకు కరపత్ర ప్రచురణ యుండక పత్రికలలో మా శ్రమ ప్రచారములద్వార మా ఖాదీసందేశము పంప నిశ్చయించినాము. చరఖాసంఘ సభ్యులును మాకొరకు ప్రచారకురాలుగా యుండి మాకెంతో సాయముచేయుచున్న ఎం. కమలాదేవి అమ్మగారు పారమున అస్పృశ్యతా నివారణగూర్చి ప్రచారముచేయ సంకల్పించినారు. అపి ఆరోగ్యము సరిగాలేక కారాగృహమునుండి విడుదల అయినప్పటినుండి బాధపడుచున్నారు. తమయొక్క అశక్తతకు విచారము తెల్పుచు మహాత్ముని యుద్యమ విజయమునకు యథాశక్తిగ కృషిసలుప బూనినారు.

మహాత్ముని అనుచరులు

కనవగాజా కామాక్షమ్మ

జేసుమర్తి చక్రవర్తి

కొండపర్తి పున్నయ్య

(ఆంధ్ర)

నిమ్న జాతులకు ప్రశ్నావళి

రాజగోపాలాచారిగారు ప్రకటించిరి.

సి. రాజగోపాలాచారిగారు నిమ్నజాతులవారి కొరకు యీ దిగువ ప్రశ్నావళి ప్రకటించిరి:—

(౧) మీరు పడుచున్న బాధలనుగూర్చి ప్రజలదృష్టి నాకర్షింపజేయుటకు మహాత్మాగాంధి కన్న యెక్కువగ యింకెవరైన పాటుపడిరని మీరు నమ్ముచున్నారా?

(౨) అస్పృశ్యతా నివారణకు అందరికన్న యెక్కువగా పాటుబడినవారు మహాత్మా గాంధిగారనియు, వారు మీ సంఘముయొక్క శ్రేయోభిలాషులని మీరు నమ్ముచున్నారా?

(౩) మీ సంఘమునకు యింకను యెక్కువ సేవ చేయవలసియున్నదనియు యీ విషయములందు మహాత్మాగాంధిగారే మీకు యెక్కువ తోడ్పడగలరని మీరు నమ్ముచున్నారా?

(౪) వారు యెక్కువకాలము జీవించి మీసంఘమునకు సేవచేయుచున్నచో కలిగెడి మేలుకన్న వారు వలదని యితరులు కావలెనని కోరుచున్న విరోధావర్గముల విధానమువలన యెక్కువమేలు కలుగునా? అట్లైనచో మీరు వారి విధానము ననుసరించి యితరుల మార్గమును వీడి వారి ప్రాణము కాపాడరాదా?

తెలిసిన ఖైతుప్రిద్రాకను పట్టుదలతో మనయందునుంచుట, మారు సహోదరులు వాదముల కన్న యెక్కువమేలుగలదు. తిన పట్టుదల అభిమానము మాపాలకు వారిమనలు త్యాగముచేయుటకు గసిద్ధపడుటకన్న యింకేమి చేయగలను.

అఖిలభారతి ఆయుర్వేద ప్రదర్శనములలో స్వర్ణపతకము [illegible]

బలహీనులు, వృద్ధులు స్త్రీలు బాలురు [illegible] ఆయుర్వేదఅవుషధములు.

జాండు ZANDU

జాండు ద్రాక్షాసవ

రుచికరమై శరీరమునకును, మెదడునకును బలమిచ్చును.

జాండు అశోకారిష్ట

స్త్రీల ఆర్తవ దోషములకు వజ్రాయుధము వంటిది

జాండు బాలకూటార్క

పిల్లలరోగముల కన్నిటికిని సంజీవివంటిది నిరపాయ రుచికరమైనది ప్రతియింట నుండదగినది

జాండు కేసరిజీవన్ [illegible]

నరాలనగలిగి రుచికరమైనది ఎంతబలహీనునికైనను నూతన జీవిత మొసగును.

జాండు ఆయుర్వేదవైద్య శాల లిమిటెడు బొంబాయి

నైజాం రాజ్యపు సోల్ ఏజంటు.	}	సి. మూల్‌చంద్ స్టేషన్ రోడ్డు సికింద్రాబాదు

సబుఏజంట్లు: ఎం.పి. [illegible] సికింద్రాబాదు.

[illegible] బదర్సు [illegible] హైదరాబాదు.

బాలగోవింద్ జగన్నాథు గౌళిగూడా హైదరాబాదు.

పి. గోపాల్‌రావు [illegible] హైదరాబాదు.

వైద్యవిద్యాక డాక్టరు సి. నరసింహారావు హనుమకొండ.

నైజాంరాజ్యమందు సబు ఏజంట్లు కావలెను వ్యాపార పద్ధతులు తెలియ చేయబడును క్యాటలాగులు కోరినవారికి ఉచితము. ఈసోల్ ఏజెన్సీయందు 40 సం|అనుభవము గల రాజవైద్యులు, రోగులను పరీక్షించి తగిన మందు లివ్వబడును

రాజవైద్య బి. టి. వెంకటాచార్యులు. కేసర్ టింగు ఏజెన్	}	సి. మూల్‌చంద్ సోలు ఏజంటు

చిరకాలమునుండి బాధించుచున్న మూత్రవ్యాధులకును సెగ (గనేరియా) వ్యాధికిని క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

గనోకిల్లర్ (రిజిష్టరు)

ఈ యౌషధము శ్రేష్ఠతమము. ఇంగ్లీషు మందులను [illegible] ఔషధములను పుచ్చుకొనినను గుణము కలుగని రోగులను, [illegible] గూడ లాభము లేకపోయిన రోగులను కడపటి పర్యాయముగా మా గనోకిల్లరును గూడ పుచ్చుకొని చూడుడు. పెక్కురోజులనుండి యున్నను లేక క్రొత్తగా [illegible] ఏ రకము సెగ సంకటమైనను స్త్రీలకైనను పురుషులకైనను గనోకిల్లరు [illegible] మూత్రము జారీగా వెడలును. మూత్రము పోవునప్పుడు [illegible] తగ్గిపోవును. మూత్రము జారీమునందలి బాధ [illegible] సెగవ్యాధి (గనోరియా) [illegible] మూత్రము [illegible] మూత్రద్వారమునుండి పోవు చీము, [illegible] స్త్రీలకును పురుషులకును గూడ గనోకిల్లరు [illegible] స్త్రీలు గర్భవతులు [illegible] మూత్రవ్యాధులు [illegible] 60 మాత్రలుగల సీసా ఖరీదు రూ. 3-0-0 వి. పి. ఖర్చు ప్రత్యేకము.

అడ్రసు:— డాక్టరు డి. యన్. జసాని 137 కికాస్ట్రీటు గులాల్ వాడి బొంబాయి 4	}	Sole manufacturers Dr, D.N. Jasani 137 kika street, Gulalvad, Bombay. 4

Madras Agents:-Messrs, DADHA & Co.,
52, Nainiappa Naikan Street. P. T. Madras.

నేను గాంధీని గలచికొనినంతనే నాకు ఏసుక్రీస్తు జ్ఞాపకము వచ్చును. అతని జీవిత ముత్తమము. అతని మాట వేదతుల్యము. అతడు ప్రపంచమునకై బాధపడు చున్నాడు. ఈ ప్రపంచమునందు సత్యమును, దేవత్వమును స్థాపించుటకై తన ప్రాణములు కూడ నొకనాడు సమర్పింప గలవాడు.

—జాన్ హేయిన్స్ హోమ్సు.

అస్పృశ్యుల దేవాలయ ప్రవేశము

అహమదాబాదులో దేవాలయ ప్రవేశము

అంబాలాల సారాభాయిగారు తమ జయిను దేవాలయములోనికి అస్పృశ్యులనుగూడ రానిచ్చిరి. మరి యొక హిందూ దేవాలయములోనికి గూడ అస్పృశ్యులను రానిచ్చెదరు.

సింధు హైదరాబాదు

ఇచట నాల [illegible] హిందూ వర్తకసంఘ [illegible] వారు హిందూ పంచాయితీ [illegible] తమ గుడు [illegible] రములలోని అస్పృశ్యులను రానిచ్చుటకు తీర్మానించిరి.

ఇతర హిందూ దేవాలయములలోనికి గూడ అస్పృశ్యులను రానిచ్చుటకు [illegible] బ్రాహ్మణులు సాముహ్యము కలసి [illegible] బడెను.

మహాత్ముని యొక్క [illegible] విశ్వాసమును ప్రకటించుచు సాంఘిక [illegible] నిరసించుచు పంచాయితీ వారు ప్రధానమంత్రికి [illegible] వార్త నంపిరి.

[illegible] అస్పృశ్యుల పంచాయితీల వారందరు [illegible] చేయగా [illegible] గాంధిమహాత్ముడొక్కడే తమను [illegible] తీర్మానించిరి.

[illegible] వర్ణముల వారి విందు

ఇచటగూడ సవర్ణులు అస్పృశ్యులను సహపంక్తిని కూర్చుండి భోజనము చేసిరి.

కలకత్తా

ఇచట [illegible] హృదయము నుండియు కాళికాదేవి దేవాలయ ద్వారమును తెరచి యుంచిరి. సవర్ణులును అస్పృశ్యులను [illegible] గాంధిమహాత్ముని విజయముకొరకు పూజలను [illegible] సలిపిరి.

దేవాలయ [illegible] యున్న [illegible] మందిరమున [illegible] అస్పృశ్యులను [illegible] అచట అన్నివర్ణములవారు [illegible] చేసిరి. విద్యార్థులందరును అన్ని విద్యాలయముల [illegible] మహోత్సవమునందు [illegible] దేవాలయములోనికి [illegible] పుష్పములను [illegible].

శ్రీమతి [illegible] దేవి, శ్రీమతి ఊర్మిళాదేవి, పద్మరాజ జయిను (యావద్భారత హిందూమహాసభ కార్యదర్శి) గార్లు మున్నగు ప్రముఖులు చాలమంది వచ్చిరి. ప్రజలలో ఉత్సాహము మిన్నుముట్టెను. వారిలో మాదిగెలు [illegible] [illegible] మున్నగు అన్ని తెగల అస్పృశ్యులు దేవాలయములోనికి వచ్చిరి. ఏ పని [illegible] వెలుపల నిలబడి [illegible] యుండెను. ఇచటి [illegible] ప్రధాన [illegible] అస్పృశ్యుల [illegible] దేవాలయములో [illegible] చేయబడెను. ఉహోమములో అన్ని వర్ణములవారును పాల్గొనిరి. ఉదయమునుండి [illegible] అస్పృశ్యులు గాంధీకిజయ్ అని అరచుచు [illegible] వచ్చుచునే యుండిరి.

[illegible] పూరు

[illegible] వి. [illegible] జి. రావుగారి అధ్యక్షత క్రింద నాయుడు [illegible] ఖాలా సీతైన్య, వాస్తవ్యులు [illegible] [illegible] సీతైన్యలో నున్న

మానుమత్దేవాలయము లోనికి [illegible] దేవాలయము లోనికిని అస్పృశ్యులనుగూడ రానియవలెనను తీర్మానము యేకగ్రీవముగా ఆమోదింప బడెను.

ఇచట పది దేవాలయములలోనికి అస్పృశ్యులను రానిచ్చిరి.

అయోధ్యలో అన్ని దేవాలయముల లోనికి రానిచ్చుట

అయోధ్యలో నున్న అన్ని దేవాలయములలోనికి గూడ అస్పృశ్యులను రానిచ్చిరి.

బొంబాయిలో అన్ని వర్ణముల వారి విందు

అస్పృశ్యులతో కలసి భోజనము

వాల్కేశ్వర [illegible] శ్రీమతి కమలా [illegible], శ్రీమతి [illegible], శ్రీమతి [illegible] సమక్షమున సుమారు 200 మంది సవర్ణులును అస్పృశ్యులును ఏకపంక్తి కలసి భుజించిరి.

[illegible] నొక దేవాలయములోనికి అస్పృశ్యులను రానిచ్చిరి. [illegible] మరియొక దేవాలయము [illegible] బహిరంగముగా [illegible].

నయినిటాలు

నయినిదేవి ఆలయమునకు హోమము జరిగినది. అస్పృశ్యులును సవర్ణులును కలసి హోమము చేసిరి. అందరును దేవాలయములోనికి వెళ్లిరి.

ప్రయాగలో 12 దేవాలయములలోనికి రానిచ్చుట

ప్రయాగలో 12 దేవాలయములలోనికి అస్పృశ్యులను [illegible] రానిచ్చిరి. గాంధీకి జయ, [illegible] జయ ధ్వనులు మిన్నుముట్టెను. [illegible] పరాయణుల [illegible] కనబడిపోయినది.

పండిత మాలవ్యాగారి దేవాలయము

పండిత మదనమోహన మాలవ్యాగారి దేవాలయము లోనికిగూడ అస్పృశ్యులను రానిచ్చిరి.

మురాదాబాదు

మురాదాబాదులో [illegible] మూడు ప్రత్యేకముల దేవాలయములున్నవి. ఇచట వేలకొలది ప్రజలు సమావేశమై నదిలో స్నానము చేసిరి. నదీతీరమున సభజరిగినది. చాల మంది ఉపన్యసించిరి. [illegible] ఊరేగింపుతో వారు పురవీధులను [illegible]. అచట నొక సభ జరిగినది. 12 దేవాలయములలోనికి అస్పృశ్యులను రానిచ్చుటకు ధర్మకర్తలు నిశ్చయించిరని సభలో ప్రకటించబడెను.

[illegible] "రామరాజ్య" గ్రంథకర్త [illegible] లాలాగారు [illegible] ప్రాయోపవేశ దీక్షను [illegible] సభలో తెలుపబడెను.

అందరును [illegible] స్నానముచేసి అస్పృశ్యులను దేవాలయములోనికి తీసుకొని వెళ్ళిరి. అచట ప్రసాదములను అందరు కలసి భుజించిరి.

అన్ని మ్యునిసిపలు పాఠశాలలును హిందూ హైస్కూలును గూడ మూసివేసిరి.

గౌహతీ

బ్రహ్మపుత్రా నదీతీరమున దేవాలయములలోనికి అస్పృశ్యులను రానిచ్చిరి.

రవీంద్రనాథుగారి తంతివార్త

"భారతదేశమునందు ఏకీభావమును సాంఘిక [illegible] మును సమకూర్చుటకు అమూల్యమగు మీ ప్రాణమును మీరు [illegible] చాల ప్రశంసనీయము. దీనివలన పాలకుల [illegible] దేశ [illegible] అనుకూలఫలితము కలుగునను [illegible] సంశయము లేదు. ఇంతటి మహాత్యాగమువలన మన [illegible] తప్పక కలుగగలదనుట [illegible]. కాని, అమూల్యమగు మీ జీవితము [illegible] కలుగునంతవరకును [illegible] [illegible] మున్నాను. [illegible] [illegible] మహాత్ముని [illegible]."

[illegible] రవీంద్రనాథ గారు తమ [illegible] ఉపన్యసించిరి. అస్పృశ్యత [illegible] రవీంద్రనాథ గారు [illegible] నొకరు ఉపవాసమును [illegible] అస్పృశ్యులను కలసి భుజించుటకు [illegible] విందు చేసిరి.

గాంధీగారి [illegible] గాంధీగారితో గూడ [illegible] గారి [illegible] [illegible] బయలుదేరిరి.

స్త్రీల [illegible] సంఘమువారు మెక్డొనాల్డుగారికి [illegible] తంతివార్త నంపుట

"గాంధీగారు [illegible] ప్రాణములకు [illegible] స్త్రీలు [illegible] చాల విచారించుచున్నాము." అని ప్రపంచమునందలి [illegible] [illegible] సమావేశమైయున్న స్త్రీల [illegible] జాతీయ సంఘమువారు మెక్డొనాల్డు గారికి తంతివార్త నంపిరి.

గాంధిమహాత్మునికుమారుడు దక్షిణ ఆఫ్రికా నుండి బయలుదేరుట

గాంధిమహాత్ముడు [illegible] [illegible] గాంధీ మహాత్ముని కుమారుడగు ఎం. ఎం. గాంధిగారు [illegible] స్టీమరులో ఇండియాకు వెళ్లిరి.

సబర్మతీ ఆశ్రమవాసులకు మహాత్ముని లేఖ

నేను నిరశనదీక్షను [illegible] మీ [illegible] ఆందోళనపడగూడదు. మీరు నాతో [illegible] నిరశనదీక్షను బూనగూడదు. [illegible] యొక్క [illegible] [illegible] అని గాంధిమహాత్ముడు ఆశ్రమవాసులకు లేఖ వ్రాసెను.

కావలయును!

సి. వి.

కలియుగమునందు కామధేనువు లేమి జేసి కాబోలును వార్తాపత్రికలలో "కావలయును" అను ప్రకటనలు ప్రచురింపబడుచున్నవి. ఉద్యోగములు, వస్తుసముదాయములేకాక వధూవరులకొఱకుఁగూడ కావలెనని ప్రకటనలు ప్రచురమగుచున్నవి. మన భౌతిక నేత్రముల కగోచరమై మనోనేత్రములకు మాత్రము కానవచ్చు "కావలయును" ప్రకటన జగత్తునందు దినము ప్రచురింపబడుచున్నది. ప్రస్తుతపరిస్థితుల ననుసరించి లోకమున కేమికావలయునను ప్రశ్న ప్రతిమానవుని నాకర్షించుచున్నది. ఏమిజేసిన సుఖజీవనము లభింపఁగలదని ప్రజలు తహతహ పడుచున్నారు. కర్షకులు వర్షము లేకపోవుటచేతనో లేక అపరిమితమైన శిస్తును చెల్లింపజాలకయో వ్యవసాయవృత్తి కెట్లుతరింపవలయునని కృశించుచున్నారు. వ్యాపారులు, యిటీవల పెరిగిన బంగారు ధరలవలన, ధనమార్జింపుటటుండ, నష్టములపాలై యేమిచేసిన బాగుఅని వితర్కించుచున్నారు. ఉద్యోగములపై నాధారపడి [illegible] డెడు ప్రజలు నిరుద్యోగ పరిమితి విస్తరించు [illegible] బ్రదుకుదెరవుల కొఱకు పరితపించుచున్నా[illegible] ప్రభుత్వమువారు, నూతనమైన పన్నుల విధించి తమ ఆర్థికపు లోటును పూర్తి చేయు సహాయముల నన్నుచున్నారు. నిరుపేదలు పట్టెడన్నము దొరకునదెట్లని యోజ చుచుండ, ధనికులు మహాభోగిమ[illegible] లెందెందు గలవని శోధించుచున్నారు. భారతవర్షము ఆయుధవిసర్జనము నాలింగనము జేయుచున్నది. పాశ్చాత్యులు మరొక యుద్ధమునకు నూతన పరికరములను సైన్యములను త్వరితగతిని తయారుచేయుచున్నారు. ఒకవైపు యుద్ధమువలదని జెనీవాలో ప్రబలప్రయత్నములు జరుగుచుండ, 'మం చూరియా ధ్వంసమై పోయినది. ఇవ్విధముగా ప్రపంచమంతయు నేదోయొక దానికై కడువేగముగా పరుగులిడుచున్నది. భూగోళముపై "కావలయును" అను పంచాక్షరి తాండవించుచున్నది. లేమివిస్తరించుచున్నది, దానిని మాటుపరచుటకు నవనాగరికత దివ్యాలంకార భూషితమై సత్యమును గప్పివుచ్చుచున్నది. ప్రపంచమునకు వాస్తవముగా నత్యవసరమైన దేదియో ప్రజలు గ్రహింపజాలకున్నారు.

ప్రతిమానవుని హృదయమునందు అసంతృప్తి వ్యాపించియున్నది. భయసంశయాదులు సహజములైపోయినవి. మెఱయున దంతయు బంగారముకాదను తెలుగును లోకము ప్రల్లదవర్తిలిప్తమై, ఆకారమొకటి అంతరంగ మింకొకటిగా నేర్పడుచున్నది. సత్యాసత్యముల విభేదము గ్రహింప నలవికానటువంటి స్థితిగతు లేర్పడినవి. న్యాయాన్యాయములు సమ్మిళితములై కొన్నిమారు లన్యాయమె న్యాయముకన్న మిన్నగా నగుపడుచున్నది. విమర్శనాశక్తి సన్నగిల్లినది. దీపికల చెంతకరిగి మరణించు ద్వికేషములవలె తమ కత్యవసరమైనదానిని గ్రహింపజాలక తమ లేమి నెట్లైన నివర్తింపు నుద్దేశముతో దుస్థితికి పాల్పడుచున్నారు. ప్రజలకోరిక లీడేర వలయుననిన శాంతిలత లష్టదిగ్భాములం దల్లుకొని శుభసూచకములగు నవకోరకములు బోటి మరించవలసియున్నది. శాంతి చేకూరినచో నదియే స్వర్గలోకము ఇటువంటి ఉపశాంతి కాదిమూర్తియైన పురుషోత్తము డాత్మత్యాగమునకు సంసిద్ధుండై యుండ నెఱిగి మెలుంగ నట్లు నిభావస్థయందున్నచో శుభోదయ మగునా?

పట్టు పరిశ్రమ

"రైతులకు లాభకరము"

మననైజాము రాష్ట్రములో పట్టుపరిశ్రమకు కావలసిన సౌకర్యములు చాలగలవు. పట్టుపురుగులు మల్బరీఆకులుగాకుండా ఆముదపు ఆకులుతిని వృద్ధిపొందగలవు. పట్టు తీయుటకై పట్టుపురుగులను చంప నవసరము కనుపించదు. కేవలమహింసాసిద్ధాంతముపైననే యాధారపడి పట్టుపురుగులను పెంచి పట్టుతీసి లాభమును బడయగల్గుదుము. మననైజాంరాష్ట్రములోని రైతుల వ్యవసాయమునకు తోడుపట్టు గృహపరిశ్రమ గనుక్న మొక్కువలాభకారికాగలదు పట్టుపురుగు గ్రుడ్లుపెట్టిన ౭ రోజులకు పిల్లలగును పిల్లలు కాగానే ఒక పళ్లెకలో ఆముదపుఆకు పరచి దివేసి వాటిమీద వదిలివేయవలెను. ఆముదపు ఆకు తిని దినదిన ప్రవర్థమానమై ౧౫ వ నాటికి గొంగడిపురుగులంత [illegible] గా వెవిన్నుట [illegible] మగ, ఆడపట్టుపురుగులు కలిసి యేకమగును. అట్టి సమయములు కనిపెట్టి కల్సిన గ్లి, ౭ గంటలకు మగ, ఆడపురుగులను విడదీసివేయవలెను. లేనిచొ దల [illegible] నపు గ్రుడ్లుపెట్టుటయు గ్రుడ్లు చితికిపోవుటయు సకప్పుడు పెద్దపురుగులే చచ్చిపోవుటయుకల్గును. పట్టుపురుగు గ్రుడ్లుపెట్టిన ౭ రోజులనుంచి పళ్లెకలో ఆముదపు పచ్చిఆకువేసి అందులో ఆపట్టుపురుగు గ్రుడను వుంచవలెను. ముందు ఆడపట్టుపురుగులను విడదీసినపిమ్మట గ్రుడ్లుంచిన పళ్లెకలోనాకుం[illegible] వేరుపళ్లెకలలో ఆముదపుఆకువేసి వదిలివేయువలెను. కొన్నిదినములకు యీపురుగులు వాటిలో గూళ్లు కట్టుకొనియుండిన కొన్నిదినములకు యీపట్టుపురుగులు రెక్కలుకలిగి యెగిరి బైటకువచ్చి చచ్చిపోవును. లేదా రెక్కలువచ్చిన పురుగులను పళ్లెకలలో[illegible] బయటపారవేయవలెను. ఈ రెక్కలువచ్చి చచ్చిపోయిన పురుగులవల్ల పట్టురానేరదు [illegible] కలలో కట్టిన గూళ్లన్నిటిని యేరితీసి [illegible] లో నానవేసి బయటకుతీసి [illegible] జాగ్రత్తగ తీసి [illegible] పాలీనావకయు [illegible] విలువగల్గిన పట్టులభ్యమగును. ఈ పట్టుపరిశ్రమకు కాయకష్టముగాని ధనవ్యయముగాని గానేరదు. కొంచెముజాగ్రత తెలివితేటలున్నచాలును. పట్టుపురుగులలో తెలుపు, ఎరుపు, పసుపుపట్టు తయారగురకములుగలవు. రైతులు [illegible] పట్టుపురుగులను పెంచి యెక్కువలాభము బడయుటకు వీలున్నది. ఈ నైజాంరాష్ట్రములోని రైతులకు న[illegible] విధముల నైజాంసర్కారువారు తోడ్పడి పట్టుపురుగులను సప్లయిచేసి పట్టుపరిశ్రమకు [illegible] విధముల సాహాయము జేయ టవసరముగనున్నది. ఈ పట్టుపరిశ్రమవల్ల యీరాష్ట్రములో అనేకమందికి కూలిదొరకుటకుమార్గములున్నవి. పట్టుపురుగుల గ్రుడ్లు కావలసియున్నవారు మద్రాసు యిండస్ట్రీ[illegible] యస్ డైరెక్టరు శ్రీయుత వి. రామకృష్ణ వె. సి. యస్ నాయకగాని శ్రీరాజా అఫ్ దేవరకోట పరగణా చల్లపల్లిపోస్టు, కృష్ణాజిల్లాకుగాని వ్రాసిన బడయగలరు.

గోలకొండ పత్రిక
అంగీరస నామసం॥ భాద్రపద బ॥ ౭
శనివారము

అస్పృశ్యతా దోషము

మహాత్ముడు ఎన్నియో సంవత్సరముల నుండి చేయజాలని సాంఘిక సేవ ఈ నాలుగు దినములలో చేసినాడనుటలో సందేహము లేదు. అస్పృశ్యతాలేశ తటస్థతను జూపుచుండిన వారిప్పుడు అట్లుండుట భావ్యముగాదని గ్రహించినారు. మహా పురుషుల సంకల్పములు అనన్య గ్రాహ్యములు.

అనేక వందల సంవత్సరములనుండి యీ అస్పృశ్యతా పిశాచము హిందూమతమును బట్టి బాధించుచున్నది. కాని యిందు రెండు చిత్రములు మాత్రము ముఖ్యాంశ్యముగా నున్నవి. ఈ యంటరాని తనము అమానుష కృత్యమని హిందూ సంఘమునందలి యున్నత జాతులు గ్రహించియు దానిని తొలగించు ప్రయత్నము సరిగా చేయులేదు. రెండవది! ఆది హిందువులు తమను స్పృశ్యులైన హిందువులు కాయికముగా మానసికముగా హింసించి, పశువులకన్నను హీనముగా జూచినను వారిమతమును వదలకయున్నారు.

కాని పరిస్థితు లెంత కాలముండును. ఆది హిందువులకు అంబేద్కర్ల నాయకులైనప్పుడు వారింక తూష్ణీంభావము వహింపరు. ఇక ముందు హిందువులు తమ దుష్పథమును, నాచారమును శాస్త్రములను మార్చుకొనకుండిన హిందువులు దాని ఫలితమును అనుభవింతురు.

ఈ ముట్టుదోషము సంఘ వ్యక్తులకు వేరుపురుగు. ఇది సంఘశరీరమునకు విషతుల్యము. దీనివలన లాభ మెవ్వరికిని లేదు. ఆర్థికముగాగాని ఆధ్యాత్మికముగాగాని దీనివలన లాభమున్నదని వాదించువారు బుద్ధి పెడతలనుండు వారనిన దోషము లేదు.

ఇకముందు మన కర్తవ్యమేమి అని ప్రశ్న. హిందూ మతము ప్రపంచమతములతో పాటిగా మానవ కల్యాణమునకు లోక సంగ్రహమునకు ఉపకరించునదిగా నుండవలెనన్న వెంటనే యీ యస్పృశ్యతా పిశాచమునకు ఉచ్చాటన మంత్రము ప్రయోగింపవలెను.

మహాత్ముని దీక్షనుదృష్టియం దుంచుకొని యిప్పుడు హిందువులు చేయవలసిన కర్తవ్యము లెవి.

౧ ఆదిహిందువులను దేవాలయముల లోనికి రానిచ్చుట.

౨ వారిని బావులలోనికి రానిచ్చుట.

ఇది త్వరలో నెరవేరుటకు మేము కొన్ని సూచనలు చేయుదుము.

౧ ఆది హిందువులందు సానుభూతి చూపు ఉత్తమజాతుల వారందరును ఆదిహిందువులకే దేవాలయములను బావులను యేబావులను వారందరికో వీరును అందే యిరుగ వలయును. ఈ ప్రకాశ్యము చేసినచో ఆది హిందువుల

గవర్నమెంట్ షా౯ ౪౩
మా ఘ ము ల్లో తా ష్మి ది
సె ల లు దా టి
వా ది న ము లై న ది

వరు. ఎందరుండురో వారికి వ్యతిరేకముగా నెందరుండురో విశదమగును. కొద్దికాలములో వీరి సంఖ్యయే బహుళ మని తెలియును సర్వం కల్ల సాగరం కల్లయనువారే తుదకు తమ పట్టును వదలుకొన వలసివచ్చును.

౨ ఆది హిందువుల పిల్లలేబడులలో చదువుదురో అదే బళ్ళలో తమ పిల్లలను తక్కిన హిందువులు చదివించవలెను. అట్లుచేసిన భేదములు బాల్యము నుండియే యంతరించును.

3 గ్రామములలో నగరములందువలె ఆది హిందువుల గృహముల ప్రక్కననే యితర హిందువులు తమ గృహములను కట్టుకొన వలయును.

౪ ఆది హిందువుల బాధ్యతయు నిందు కొంత గలదు. వారికముందు గోమాంసమును భుజించుటను, గోహత్యలు చేయుటయు సర్వత్ర సర్వథా మానకొన వలెను. వారు నిత్యస్నానాదికములలో పరిశుభ్రులై వేదచోదిత కర్మలను జేయ ప్రారంభింప వలెను.

ఈ ప్రకారముగా నాచరించిన మహాత్ముని కవరిమితా నందము కలుగు ననియు, హిందూ సంఘమందు నూతన జీవకళ నుత్తేజితో మగునని యు మా దృఢాభిప్రాయము.

స్థానిక వార్తలు

శ్రీనిజాం ప్రభువుగారి సంచారము

నిజాం ప్రభువుగారు అక్టోబరు నెల మొదటివారమునందు ఔరంగాబాదునకు సంచారము జేయుదురని తెలియుచున్నది.

విందు

మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దూరుగారు హైదరాబాదు నగరమునకు విందును చేసెదరని తెలియుచున్నది. ముసలిసర్దారులు సౌకర్యందరికి రొమకవిందు అక్టోబరు ౧ తేదీన యిదగదని తెలియుచున్నది.

జాగీరుదారుల కమిటీ

జాగీరుదారులకు పాలార్ జంగు బహద్దూరు అక్టోబరు నెల ౧౨వ తేదిన ఉదయము ౯ గంటలకు జరుగనున్నది. ఈసభచే జాగీరుదారుల పక్షమున నొక కమిటీ పెట్టబడును.

ఫర్మాను

మునసిపాలిటీ సంవత్సరము లెక్కానుసారము కార్యములు జరుగుచున్న విధాన ఇప్పటినుండి ఫిబ్రవరి నెల మొదటి తేదీ సెలవుదినముగా పరిగణింపబడునని ఫర్మాను జారీచేయబడినది.

వర్తక మహాసభ

ఈ మహాసభకొరకు స్వాగతకార్యనిర్వాహక యీ క్రింది ప్రముఖులు సభ్యులుగానున్నారు.

హైకోర్టు జడ్జిలు ... అధ్యక్షులు ౧. (౧) మౌల్వీ ... సహాబ్, (౨) మౌల్వీ ... (౩) మౌల్వీ ..., (౪) మౌల్వీ ..., (౫) మౌల్వీ అబ్దుల్ ..., (౬) మౌల్వీ అబ్దుల్ ..., (౭) మౌల్వీ ...

అద్భుతమైన యాత్ర

సుప్రసిద్ధయాత్రాదరు శ్రీయుత జగన్నాథము గారు శుక్రవారము ఉదయం ౧౦ గంటలకు తమ యాత్ర ప్రారంభించిరి. వీరియాత్రను చూచుటకై వేనవేలుగా ప్రేక్షకులు వచ్చియుండిరి. రాజబహద్దురు వెంకటరామరెడ్డిగారు యస్. యస్. నాయుడుగారు యీ ప్రదర్శనమునందు ఎక్కువ ప్రోత్సాహమును జూపిరి. ఈతడు ... కాలము యీదుము చేయుచుండెను. గాలివెక్కువగుటచే ఎక్కువ తమ ... అఫుసని ఎంతచెప్పినను వినక తనప్రతిజ్ఞను నెరవేర్చుకొనెను. ఇంతవరకు ఇట్టి పని చేసినవారులేరు. ఇప్పుడు వీరికి తగుసహాయము దొరకినచో ఇంగ్లీషు ఛానల్ కూడ యీదగలడని అనిపించుచున్నది. వీరికి తగుసహాయము దొరకునుగాక!

శ్రీయుతి ... గారు

మీర్ ... గారి కుమారులగు మీర్ ... గారు ... 3 సంవత్సరములు కష్టపడి చదివి ... పరీక్షయందు ఉత్తీర్ణులై ... పొందియున్నారని తెలియుచున్నది.

ప్రయాణము

౧. సర్ హైదరీ నవాబుజంగు బహద్దూర్
౨. సర్ ఆర్. సి. గ్రెంచిగారు
3. నవాబు ... జంగు బహద్దూర్ గారు
వీరు ముగ్గురును సింలాకు ప్రత్యేకపనిమీద వెళ్ళి ఒక వారముదినము లక్కడనుండి తిరిగి రానున్నారని తెలియుచున్నది.

రైలు ఆగిపోవుట

వర్షము ఎక్కువగుటచే వికారాబాదునకు ... రైళ్లు ఆగిపోయెను యీ నెల ౧౯ తేదీనుండి యథావిధిగా బండ్లు పోవుచున్నవని తెలియుచున్నది.

"స్వదేశీ" ఉత్సవము

దీపావళీ సెలవుల సందర్భమున హైదరాబాదునందు వివేకవర్ధని పాఠశాలయందు స్వదేశీ వస్తుప్రదర్శనము జరుగునని తెలియుచున్నది. అక్కడ చేతితో చేయబడిన సామానులు మిల్లులలో చేయబడిన సామానులు చూపబడును. ఈ ప్రదర్శనము సుమారు ౧౫ దినములవరకు జరుగును.

కొత్వాల్ పిల్లచిగారు

రెసిడెన్సీ బజారు కొత్వాలుగారగు కొత్వాల్ పిల్లచిగారికి ఆగస్టు నెల 3౧ వతారీఖునుండి ౭ నెలదినములు సెలవొసంగబడినవి. వారిస్థానమున పి. జె. ఆర్. ... సబ్ ... మేజిస్ట్రేటుగాను యం. పి. ఓట్లోగారు కొత్వాలుగాను నియమింపబడియున్నారు.

రెసిడెన్సియందు సుంకము

హైకోర్టువారి ఉత్తరువు ప్రకారము ఇకముందు రెసిడెన్సియందు సుంకము యిప్పుడు క్రొత్తగ చేయబడిన ... ప్రకారము వసూలు చేయబడునని రెసిడెంటుగారు తెలియజేయుచున్నారు.

మహోన్నతి శెందిన నిజాముగారి రైలుమార్గము

హైదరాబాదునుండి నిజామాబాద్ ... భాగము ... ఎత్తైనది ... నిర్మించబడినది ... రాకపోకలు సాగుచున్నవి.

పల్లె పట్టణ ప్రజల నివేదనము

సిద్దిపేట

(విలేఖరి)

గణపత్యుత్సవము

వైశ్యయువకులచే ప్రతిసంవత్సరమువలె గణపతి నవ రాత్రములీ సంవత్సరము ఘనవేడుకగా జరిగింపబడి ద్విజాతులకేగాక పంచమాదితర జాతులవారికి సహితము అన్నదానమొసంగబడి యీ భాద్రపద శు॥ ౧౩ వ నాడు సర్వాలంకారయుతముతో గొప్ప ఊరేగింపు గావింపబడినది

గాంధీటోపీగష్టీ బయలుదేరినదట!!

శ్రీరామమందిరమున ౧౦-౧౨ సంవత్సరముల వయస్సుగల కొందరు బాలురు శ్రీరామదేవాలయ పూజారియగు వే॥ రామ రావు హరిదాసులవారి పుత్రులగు వే॥ గోవిందరావు హరిదాసు గారి ప్రోత్సాహమున నొకభజనమండలి యేర్పరచుకొని ప్రత్యేక దుస్తులతో యీ గణపతి నవరాత్రములయందు శ్రీ విఘ్నవినాయక కీర్తనలు పాడుచుండిరి యిచటి పోలీసు మొహరీరుగారు వే॥ గోవిందరావుగారిని పిలిచి హుకుములేనిది బాజారువెంబడి భజనచేయరాదను యిది మహమ్మదీయుల కాగ్రహము కలిగించును. యీ బాలుర్ల దుస్తులు గాంధీనకలును పోలియున్నవి గాంధిటోపీలు పెట్టగూడదను గష్టీకలదు కనుక తక్షణమే యీ వేషములతీసి వేయించి భజనను మానుకొనుడని గద్దించిరి గోవిందరావుగారు తగుసమాధానమును చెప్పుచు యితరమతస్థులకెవరికైన మాభజనవలన ఆక్షేపణ కలిగినయెడల అమతమువారు వలదని చెప్పినచో భజనమానుకొనవచ్చును. అంతేగాక నేను వలదని చెప్పినను బాలురువినరుకావున మీరు యిచటి ప్రముఖులను తనుల్యవకాశ్యదర్శులవగు బచ్చు వెంకటేశ్వరగుప్తగారితో చెప్పగలరని మనవిచేసిరి. మొహరీరు సాహేబుగారికీ సమాధానము నచ్చక "నీవు నోటిమాటలతో వినువానివలె కన్పించవు తమాటికీ నోటీసు యిత్తును" యని యింకనేమేమో చెప్పుచుండగా "మేము మీకిలాపు కార్యాయిచేసినయెడల మీకు కష్టమేగాక నష్టముకలుగును కనుక మీరు మమ్ముల...... కనిపెట్టుకొనిన మిమ్ముల నెవ్వరేమిచేయుదురు గనుక ఆలోచించుకొని చెప్పుమనిరి.

హనుమకొండ

౮ మంది విద్యార్థులు నాయకుల ప్రకటనల ప్రకారము ఉపవాసదీక్షనుండిరి.

మారుకన్న నెక్కుడుపవాస దీక్ష సలుపుట

మహాత్మునికి జయముకలుగుటకై

సత్యనారాయణస్వామి వ్రతము సలుపుట

౨౦-౯-౨౭ మంగళవారము సాయంకాలము ౫౹ ఘంటలనుంచి శ్రీమాణిక్యప్రభువు దేవాలయమందు సభసమావేశమయ్యెను. విద్యార్థులు తదితరసభికులసంఖ్య దాదాపు ౨౦౦ కన్న మించియుండెను, కడలుటను దేవళము జనులచే క్రిక్కిరిసియుండెను ప్రథమమున ప్రార్థన భజన జరిగెను తరువాత కొందరు మహాత్ముని నిరశనవ్రతము, అస్పృశ్యతను గురించి వివరముగా ముచ్చటించిరి తరువాత సత్యనారాయణ వ్రతము భక్తిశ్రద్ధలతో జరుపబడెను. మరల భజనజరిగెను ఫలహారము స్వీకరించిన తరువాత సభికులు తమతమ గృహములకు చేరిరి సభసమాప్తియగునప్పటికి ౧౧ గంట దాటెను రాళ్లబండి సుబ్బారావు, మాదిరిమండి రామారావుగారు శ్రీమాణిక్యేశ్వరమణకవులును తదితర వ్యాఖ్యానాదులందయచేసియుండిరి. సభానంతరము విద్యార్థులు తెప్పుకలవడియున్న సుగుణముల లో కొన్నిటినిషధమునమునవక ప్రయత్నింతుమని ప్రమాణముచేసిరి యీ క్రిందితీర్మానము సభికులచే నేకగ్రీవముగా నామోదింపబడెను.

నిశ్చలమనస్సుతో భగవంతుని మహాత్మునికి సర్వవిషయములందు జయముకలుగుటకై ప్రార్థించుచు అస్పృశ్యానివర్తనమునకు శక్తికొలది ప్రయత్నింతుమని వాగ్దానము చేయుచున్నాము.

౧ వినాయకచవితి స్థానికగజానవమండలి విద్యార్థి భజనమండలి వారిపక్షమున బహుజయప్రదముగా జరిగెను. ప్రతిష్ఠించినతరువాత మూడుదినములవరకు సభలు, మతసంబంధమైన ఉపన్యాసములుజరిగెను. నాలుగవదినమున మహావైభవముతో నిమజ్జనముచేయబడెను వర్షముకురియుచున్నను, చల్లగాలి వీచుచున్నను విద్యార్థులు తదితరులసంఖ్య ౫౦౦ కన్న మించియుండెను

౨ ఒకవిద్యార్థి కొన్ని కర్ణదెతలకలన కళాశాలనుండి తీసివేయబడుట మరణించుటకై నల్లమందు పుచ్చుకొనెను కాని వెంటనే స్నేహితులకనుగొని వైద్యశాలకు గొంపోయిరి రెండుదినములతరువాత యాతడు బాగాయెను ప్రస్తుతము పోలీసువారి స్వాధీనమునందున్నాడు

సికింద్రాబాదులో నొకడు ఏకటింగు ప్రారంభించిన శ్రీ మ॥ శేషమాంబగారు మరల అజ్ఞలేక నైజాంరాజ్యమున ప్రవేశించినందున స్థానిక పోలీసువారు పట్టితెచ్చిరి ప్రస్తుతము వారిచట జమానతుపై నున్నారు కేసువాయిదాలు బడుచున్నవట

ఖమ్మం

(ఒక విలేఖరి)

పాశేరు హల్కా గిర్దావరుగారి

దండగములు

ఈ హల్కా గిర్దావరుగారు మహాంభునులు ... ... ప్రతాపరెడ్డి యనుపేరును పొందియున్నారు నారిధమునుపేరునకు ప్రత్యేకముగా పై అధికారుల సముఖమున వెల్లడించుటకు సమయులు కాకి యీ పత్రికా మూలముగానైన వెల్లడించినచో కొంచెము ఉన్నతోద్యోగులు పరికించుదురని విశ్వాసముతో తెల్పబడుచున్నది

తాము మకాంచేసిన గ్రామములో యెట్టివాండ్లను అనగా మాలలను, చాకలివాండ్లను అహర్నిశములు కష్టపెట్టుచున్నారు వారలరోదనము అరణ్యరోదనము

రాత్రింబగళ్లు ... ... గ్రామములలో నికివెళ్లి వచ్చేలు పట్వారీలను నేటలు కొట్టుకొనవలెనని పెండి వస్తెరాలపైన లట్టబోవుట కొట్టబోవుట యీలాటి అక్రమము జరుపుచున్నారు. ... TM

ఒక గ్రామములో మధ్యాహ్నసమయములో ... ... మంచినీరు యివ్వలేదని సేవమున అగ్రామ పట్వారిగారిని కొట్టితే వానివేలువిరిగి నెత్తురుప్రవాహంబయ్యె యెచ్చటుచెప్పుకొన్నను చీమ చిటుకుమనని వ్యోగుల భయపడి యొకవారము బాధననుభవించెను.

జాబులు

నిజాంరాష్ట్రాంధ్ర గ్రామోద్యోగుల

కొక విజ్ఞప్తి

గోలకొండ పత్రిక ౫౩వ సంచికయందు పటేలు పట్వారీల కరణముల పేరుతో నొక, వారు పైరాయధికారులతో బాధింపబడు విషయము వారికి ముట్టవలసిన స్వల్పవేతనా విధానమును గూర్చియు యధికారు లే పద్ధతులను నివారించుటకు గోరిన వివిధ దారుల వెట్టిచాకిరి వాక్యముల తోచినవే కొన్ని అనేక విధములుగ నిత్యము ప్రతివిషయము నందును పటేలు పట్వారీలు నీచముగ పీడింపబడుచున్నారను సంగతి తెలియగలదు. ఈ విషయముల కొన్నిటిని మేము గ్రామోద్యోగుల కష్టనష్టములను లఘుపుస్తకమునందు సంగ్రహముగ వివరించి యున్నాము.

మనము ప్రజలలోను ప్రభుత్వాధికారులలోను గల దురభిప్రాయమును తొలగించుటకు ముఖ్యముగ మనము మన లోగల శక్తికొలది ప్రయత్నములను సవరించుకొని ప్రయత్నించవలెను. వెనువెంట ఉభయసాన్నిధ్యమున మన్నన సహకారముల నందుటకు వలయు శక్తి సంపన్నత సంపాదించుకొన వలయును.

వార్తా పత్రికలలో నొకరు విన్నవించి నంతమాత్రమున ఒకానొక యధికారితో నొకానొకరు మొరపెట్టుకొనినను ఎవ్వరో యొక యధికారి ఇంచుక సుహృద్భావము సూచించినంతమాత్రమున నను కలుగు ఫలితము స్వల్పము. తరతరములుగా పరంపరలుగా పెద్దలుగా యున్నవారల ముంగిట ప్రయోగవలయును. మన కష్టముల వారికి కనబడి యదార్థముగా తోపవలయును. అప్పుడు వారి కరుణార్ద్ర దృష్టి మనపై ప్రసరించి మేలుగూర్చు యాలోచన చేయుట సాధ్యమగును. కొన్ని విషయములలో మనము కృషి సలుపవలెను. అది యొక్కొక్కరి ప్రత్యేక ప్రత్యేక ప్రయత్నముల వలన సాధ్యముకానిది. మన యందరి యైకమత్యముతో సభ్యతో కూడిన వారలనుండి ప్రభుత్వమునకు విజ్ఞాపింపబడ వలెను. అట్టిది సంఘరూపముగ సుసాధ్యము. మన మందరము సంఘరూపముగ విజ్ఞప్తి చేసి మనవేతన లోపమును గౌరవ హీనతను ఇతరకష్టపరంపరలను నివారించుకొన బూనవలెను. "సంఘమే శక్తి" యను సూక్తి ప్రకారము మనము పలు సంఘములుగా యున్నచో మన యధికారముల సహాయములను ప్రభుత్వమువారికి విన్నవించు కొనినచో దయాపయులగు మన ప్రభుత్వము వారు మన కష్టములనుండి విడిపించి తగ్గ సహాయము జూపి మన వేతనముల నభివృద్ధిపరచి మాకు సంతోషము ప్రభుత్వమునకు కీర్తిని కల్పింతురు. ఇందుకుగాను మన గ్రామోద్యోగుల సభలను స్థాపించి గ్రామోద్యోగుల సంఘములందు సభ్యులుగా జేరి చందాల నొసగి వానికి తోడ్పడి తద్వారా ప్రభుత్వమువారితో మన కష్టవారణార్థ విజ్ఞప్తి సాధనలకు వ్యవహరించవలెను. వారికి వలతో మన వీగతలను మొరపెట్టుకొన యత్నించవలెను. మన యందు ప్రభుత్వాధికారులకును ప్రజాసమూహమునకును గల దురభిప్రాయము పోవునట్లును వారికి మనయెడ స్వల్పవేతన అధికార గౌరవ గౌరవము బోధ్యముగా యుండ విశేషకార్య భారమును గుర్తించి వారలు మనకష్టనష్టములను గుర్తించి ఉపశమనముల గలుగజేయవలెను. మనము ప్రభుత్వమునకు ప్రజలకు గల సందేహములను తొలగించుటకు మన ముక్కుసూటి నడవడిని ప్రదర్శించునట్లుండవలెను. గ్రామోద్యోగుల సంఘమును పరిరక్షించుటకు గ్రామోద్యోగుల కష్టనష్టములను పుస్తకములను నా వద్దనుండి తెప్పించుకొని గ్రామోద్యోగులందరు గ్రామోద్యోగసంఘ సభ్యులుగా జేరగలరని విన్నవించు.

పెద్దముడున) అయినేపల్లి, జీడికల్ గోవర్ధనరావు
గ్రామం తా॥ కొండాపూర్ వాకి నరి
వరంగలు జి॥ } సేలకొండపల్లి పోస్టు

హిందూమహాసభ

హైద్రాబాదు నాయకులు కొందరు డిల్లీయందు జరిగిన హిందూ మహాసభకు వెళ్లి నట్లు తెలియుచున్నది.

నోటీసు

ఆజ్ మహాకమె తహసీల్ పరుక్ నగర్ జాగీర్ ఇలాకె పేష్కార్ తేది అబాన్ ౧౩౪౧

బనాం క్రిష్ణమాచారి వలద్ వెంకటచారి

పట్టెదార్ సాకిం పరుక్ నగరం

తమకు తెలువవలసినది యేమనగ మీయొక్క భూముల శాపతీ యున్నట్టి రఖము సాలు ౧౩౩౩-౧౧ మూడు వందల ముప్పైయిమూడు తొమ్మిదనాల తొమ్మిదిపాయి బకాయివున్నందున మీ నిజమైన అడ్రెస్ తెలియనందున యెన్నియో సారు నోటీసులు యిచ్చినను తిరిగి వచ్చియున్నందున యిందుమూలముగ మీకు తెలియపరచనైనది గనక పైన వివరించిన మొత్తము ద్రవ్యము యనమిరి రోజులలో తహసీలుకు చెల్లించని యెడల తమయొక్క భూములు వేలం వేయబడి సర్కారిరకము రాబట్టుకోబడును.

తహశీల్దార్ ఫరఖ్ నగర్

అహమదాబాదు లో గాంధి ఆశ్రమమువారికి మహాత్మాజీ లేఖ వ్రాయుట

అహమదాబాదులో అంబాలాల్ మెహతాగారుగూడ నిరశనదీక్షను బూనుట

"నేను బాగుగా నాలోచించియే భగవత్ప్రేరణవలననే యీదీక్షను బూనితిని. దీనిని మార్చవలెనని చాలమంది నన్ను గోరుచున్నారు గాని నేను దీనిని మార్చజాలను" అని మహాత్ముడు వ్రాసినలేఖ అహమదాబాదులో సబర్మతీ ఆశ్రమములో నొకరికిన్ని చేరినది.

గాంధి మహాత్మునితో పాటు తాను కూడ 20 వ తేదినుండి నిరశనవ్రతమును ప్రారంభించుటకు యిచట అంబాలాలు మెహతా యను నొక యువకుడు నిశ్చయించెను.

అఖిలవంగ నిమ్న జాతుల సభవారు సమిష్టి నియోజకవర్గములనే కోరుచున్నారు

సభాధ్యక్షుడు మున్నగువారు
రాజప్రతినిధికి తంతివార్త నంపుట

„కలకత్తాలో పురమందిరమున జరిగిన అఖిల వంగ నిమ్న జాతిసభలో "ఎక్కువేలమంది నిమ్న జాతులవారు సమావేశమైరి." సమిష్టినియోజకవర్గములే యుండవలెను. రాయబారములద్వారా హిందువులును అస్పృశ్యులును సమాధానమును కలుగజేసుకొనవలెను." అను తీర్మానము సభలో నామోదింపబడినది. కావున మీరు ఈపాలసీ నంగీకరించి యుండకుండ గాంధిమహాత్ముని వెంటనే విడుదల చేయగోరెదము. అని ఆసభకు అధ్యక్షత వహించిన రాజేంద్ర సర్కారు జి. డి. బిర్లా, జే. ఎస్. బాసు, నళినరంజన సర్కారు ఎచ్. కే. బాసు, ఇండియన్ చేంబరు ఆఫ్ కామర్సు అధ్యక్షుడు శివకృష్ణభట్టు, బెంగాలు నేషనలు చేంబరు ఆఫ్ కామర్సు అధ్యక్షుడు నళినరంజన సర్కారుగార్లు సంతకములుచేసి రాజప్రతినిధికి తంతివార్త నంపిరి.

సర్ తేజబహాదరు సప్రూగారికిని మహాత్మునకును తంతివార్తలు జరుగుట

„మీరు కడపటిసారి సాంఘిక సమస్యా పరిష్కారమునకు ప్రయత్నింపవలెను. మీ రంతవరకును ఉపవాస దీక్షను ప్రారంభింపవలదని కోరుచున్నాను. ఈసమస్యను మీరు గూడ పరిష్కరింపజాలనిచో మరెవ్వరునుగూడ పరిష్కరింపజాలరు. అస్పృశ్యత హిందూసంఘమునకు గొప్ప కళంకముగానున్నది. దీనిని తొలగించుటకై మీరు జీవింపవలెను." అని సర్ తేజబహాదరు సప్రూగారు మహాత్మునకు తంతివార్త నంపిరి.

„నేను దైవసాక్షిగా నీదీక్షను బూనితిని గాన దీనిని మార్పవలెనని మీరాశింపగూడదు, నేను కేవలము అసమర్థుడనని తెలుసుకొనగలుగుటవలనే నేనిట్టి దీక్షను బూనితిని. నేను జీవించియుండుటయే భగవత్సంకల్పమగునెడల యీ సమస్య పరిష్కారమగువరకును నా ప్రాణము లీశరీరము నంటిపెట్టుకొనియే యుండును. మీరును యితర మిత్రులును మాత్రమే రాయబారములను జరుపవలెను." అని మహాత్ముడు సప్రూగారికి తంతివార్త నంపెను.

బొంబాయి నాయకుల సమావేశము

పండిత మదనమోహన మాలవ్యాగారి అధ్యక్షతక్రింద హిందూ నాయకుల సభ యిండియను మర్చంట్సు చేంబరు భవనమున రహస్యముగా జరిగినది. అన్ని రాష్ట్రముల నుండియు ప్రతినిధులు వచ్చిరి, అందరును శుభకాంక్షతోను త్యాగభావముతోను యుండిరి. ఆ సభకు వెళ్లిన నాయకులలో నొకరు తెలిపిరి. అస్పృశ్యులకు ప్రత్యేక స్థానములనొసగు పద్ధతిని వారు సమిష్టి నియోజకవర్గమునకు సమ్మతింపవలెనను విషయమునుగూర్చి చర్చ జరిగినదని తెలిసినది. ఎరవాడ వెళ్లిన ప్రతినిధులు రానందున సంభాషణలు యిష్టాగోష్టిగానే జరిగినవి.

మొదట మాలవ్యాగారు బాలాజాలికరముగాను వ్యావయుంగముగను మాటలాడిరి లేనిపోని విషమ ప్రశ్నలను వేయకుండ గాంధిగారి ప్రాణములను కాపాడవలెనను నిశ్చలభావముతో అందరును చర్చింపవలెనని మాలవ్యాగారు తెలిపిరి.

అంబేడ్కరుగారు

„అస్పృశ్యులకు ప్రత్యేక నియోజనము లుండకతప్పదు గాన దీనినిగూర్చి మరల చర్చింపనవసరము లేదనియే యిదివరకు నేను నిశ్చయించితిని, నా గాంధిగారితో మాత్రమిప్పుడు రాయబారములను జరుపుటకు నేను సమ్మతించెదను. అస్పృశ్యుల ప్రాతినిధ్యమునుగూర్చి క్రొత్త రాజ్యాంగచట్టములో స్పష్టముగా వ్రాయబడవలెనని లండనులో నేను కోరినపుడు గాంధిగారే దానికి ప్రతికూలురుగా నుండిరి. గాన యిప్పుడు గాంధిగారేమి చెప్పదలచెదరో నేను వినగోరెదను, గాంధిగారి అభిప్రాయమును మనము స్పష్టముగా తెలుసుకొనకుండ చర్చింపబడుటవలన లాభమేమియును కలుగదు." అని అంబేడ్కరుగారనిరి.

నిమ్న జాతులకు అత్యధికముగు ప్రాతినిధ్యము నిచ్చుటకుగూడ నేను సమ్మతించెదను. అని గాంధిగారు యిండియా మంత్రికి వ్రాసిరి." అని కే. నటరాజనుగారు తెలిపిరి.

„అది నిర్ధారణమైన విషయముకాదు, అటిఆధారముపైన చర్చను సాగింపగూడదు. ఈసమస్య పూర్తిగా నేటితో పరిష్కారము కావలెను గాన షరతులు స్పష్టముగా తెలుపబడవలెను" అని అంబేడ్కరుగారనిరి.

„గాంధిగారు రేపటినుండి నిరశనవ్రతమును ప్రారంభించుచున్నారు గాన గాంధిగారి అభిప్రాయము మనకు తెలియకపోయినను గూడ మనము ఆలోచింపదగును" అని మద్రాసు నిమ్న జాతులనాయకుడగు ఎమ్. శివరాజుగారు తెలిపిరి.

గాంధిగారి ప్రాణములను కాపాడుటముఖ్యమేగాని పూనా వెళ్లిన ప్రతినిధులు వచ్చువరకును సభను నిలుపవలెను" అని ఎం. సి. రాజాగారు నుడివిరి.

„ఈసభలో హిందూ నాయకులు గాని అస్పృశ్యుల నాయకులుగాని నాకు వాగ్దానము చేసినంత మాత్రమున చాలదు. ఏలనవగా వారికి పలుకుబడి కలదో లేదో నేను చెప్పజాలను. ఈవిషయమునను గాంధిగారే కలుగజేసికొనవలెను దీనిని తొలగించుటను గాంధిగారితో మాత్రమే రాయబారములు జరుగవలెను" అని అంబేడ్కరుగారనిరి.

రెండవనాడు జరిగిన చర్చ

సభవారొక ఉపసంఘము నేర్పరచిరి. అంబేడ్కరుగారు తన పక్షమువారితో నాలోచించుటకు కొద్ది అవకాశమును కోరిరి గాన ౨ గంటలకు సభ విరమింపబడెను.

సభవారి ప్రకటన

గాంధిగారితో జరిగిన సంభాషణను గూర్చి సర్ చమనలాలు, వి. మెహతాగారు మొదట సభలోనిట్లువివరించిరి.

„ మేము రెండుగంటలసేపు మహాత్మునితో" సంభాషించితిమి. ప్రత్యేక నియోజకవర్గము లుండగూడదని మహాత్ముడు నిష్కర్షగా తెలిపెను. అస్పృశ్యులకు ప్రత్యేక స్థానముల నేర్పరచిన సమిష్టి నియోజకవర్గముల ద్వారా ఎన్నికలను జరుపుటకు గూడ మహాత్ముడు సమ్మతింపలేదు గాని యీ సభవారు అస్పృశ్యులకు ప్రత్యేక స్థానముల నొసగుటకు సమ్మతించినచో తనకెట్టి ఆక్షేపణయును లేదని మహాత్ముడు తెలిపెను. ఈసభవారొక్క నిర్ణయమును జేసినను తా నందుల కంగీకరించెదనని మహాత్ముడు తెలిపెను."

అని మెహతాగారెరిగించిరి.

„నేను నాపక్షమువారితో నాలోచింపకుండ వెంటనే నిర్ధారణగా నేమియును తెలుపజాలను గాన ౧౦-౧౨ రోజులవరకు మహాత్ముడు ఉపవాసమును ప్రారంభింపగూడదు. ఈలోగా నీసమస్య నిసభవారు పరిష్కరించెదరు. అను తీర్మానమీ సభలో నామోదింపబడవలెను."

అని అంబేడ్కరుగారు తెలిపిరి

„ గాంధిగారు ఉపవాసమును ప్రారంభించుట నిశ్చయము దాని నాపగోరుట నిష్ఫలము సాధ్యమైనంత త్వరలోనే మన మీ సమస్యను పరిష్కరింపవలెను," అని పూనాకు వెళ్లి వచ్చినవారును యితరులును తెలిపిరి.

„కొద్దిమంది ఉపసంఘముగా నేర్పడి ఒక విధానమును సిద్ధపరచి దానిని సభలో సమర్పించవలెను.

అని అపుడు నిశ్చయింపబడెను.

గాంధిగారి సూచనలు

(౧) అస్పృశ్యులు ప్రత్యేక నియోజకవర్గములను కోరెదరా సమిష్టి నియోజకవర్గములను కోరెదరా అను విషయమున దేశమందలి మైనారిటీ వదలిన అస్పృశ్యులందరి అభిప్రాయమును తెలుసుకొనదగును (రిఫరెండము)

(౨) వారు సమిష్టి నియోజకవర్గములకు సమ్మతించినచో ప్రత్యేక స్థానములను కోరెదరా అని వారనడిగి తెలుసుకొనవలెను.

అస్పృశ్యులలో మైనారిటీ వదలిన వారికందరికినిగూడ వెంటనే వోటింగు హక్కు నియ్యవలెను. ఇతరసంఘముల వారికందరికిని యీహక్కు (అడల్టుఫ్రాంచైజు) నిచ్చినను మానినను అస్పృశ్యులకు ముఖ్యముగా నియ్యవలెను. అపుడు అస్పృశ్యులకు శాసనసభలలో తగిన ప్రాతినిధ్యము తప్పకలభింపగలదు" అని మహాత్ముడు తెలిపెను.

గాంధిగారు తెలిపిన విషయములను చునిలాలుగారు సభలో వివరించిన పిమ్మట బిర్లాగారు గూడచెప్పిరి.

మాలవ్యాగారు అంబేడ్కరుగారి అభిప్రాయము వడుగగా గాంధిగారి సూచనలు నిర్ధారణగా లేవనిరి.

„వృథా కాలయాపనము చేయుట కిదిఅవసరముకాదు. ఇది ప్రాణావసర సమయము."

అని రాజగోపాలాచారిగారును మాలవ్యాగారును అంబేడ్కరుగారి కెరిగించిరి.

ఒక ఉపసంఘము నేర్పరుప వలెనని సర్ పురుషోత్తమదాసుగారు సూచించిరి.

అపుడు బోలుగారు (అస్పృశ్య నాయకుడు) అంబేడ్కరుగారి పద్ధతిని నిరసించుచు „నేనొక్కడనే అస్పృశ్యుల నాయకుడను కాను అంబేడ్కరుగారు తలంపగూడదు" అని నుడివిరి

„అంబేడ్కరుగారు రాయబారములను జరుపుటకు నా పార్టీవారు సమ్మతించెదరు గాన గాంధిగారి ప్రాణమునకు అపాయము కలుగగూడదు, నిమ్న జాతులకు నష్టముకలుగగూడదు. వ్యక్తి వివాదములతో నాకు సంబంధములేదు. కావున గాంధిగారి అభిప్రాయమును స్పష్టముగా తెలుపవలెను అని రాజాగారు నుడివిరి. అంతటితో సభ చాలింపబడెను.

అస్పృశ్యులకు సమిష్టి నియోజకవర్గముల ద్వారా మొదటి ఎన్నికలలో ౧౨౦ కి పైని స్థానములు రానిచో ఎన్నుకొనబడిన హిందువులు తమ పదవులకు రాజీనామాల నియ్యవలెను. ఆ పదవులకు మరల అస్పృశ్యుల నెన్నుకొనవలెను. అని గాంధిమహాత్ముడు తెలిపెనని మెహతాగారు చెప్పిరి.

అంబేడ్కరుగారిని గవర్నరు ఆహ్వానించుట

అంబేడ్కరుగారి ప్రకటన

బొంబాయి గవర్నరు అంబేడ్కరుగారి నాహ్వానించుటచే వుదయమున అంబేడ్కరుగారు పూనాకు వెళ్ళిరి. గవర్నరుగారి అంగరక్షకుడు కిర్కివద్ద అంబేడ్కరుగారికి స్వాగత మొసగి గవర్నరు మందిరమునకు గొనిపోయెను. అచట అంబేడ్కరుగారు చాలసేపు గవర్నరుతో సంభాషించిరి చాల ముఖ్యములగు రాజకీయ వ్యవహారములను గూర్చి సంభాషణలు జరిగినట్లు తెలిసినది. అంబేడ్కరుగారు మధ్యాహ్నము అటనుండి బయలుదేరి మరల బొంబాయి వచ్చిరి.

„ నేను గాంధిగారి విషయమునుగూర్చి గవర్నరుతో మాటలాడలేదు. ఇతర విషయములను గూర్చి మాటలాడితిని" అని అంబేడ్కరుగారు తెలిపిరి.

సభకు ఆహ్వానము రాలేదు

బొంబాయి నాయకుల సభకు వెళ్ళెదరా యని యడుగగా నా కింకను ఆహ్వానము రాలేదు, వచ్చినచో వెళ్ళెదను అని అంబేడ్కరుగారు తెలిపిరి.

సభనుగూర్చి అంబేడ్కరుగారి అభిప్రాయము

„ బొంబాయిలో జరుగనున్న సభయును ఆసభలో నామోదింపబడనున్న తీర్మానమును నా పక్షమునకు ఆగ్రహమును కలిగించునట్టి వనియే నేను తలచుచున్నాను నిమ్న జాతులకు ప్రత్యేక నియోజకవర్గముల నేర్పరచుట పట్ల ప్రజలకు ప్రతికూల భావమును కలిగించుటయే ఆ తీర్మానము యొక్క ముఖ్యోద్దేశమని తెలుచున్నది. నాతో నొకవంక రాయబారములను జరుపుచున్న నాయకులు మరియొకవంక నాపక్షమునకు ప్రతికూలమగు ప్రచారమును చేయుచున్నచో రాయబారమువలన అనుకూల ఫలితము కలుగజాలదు వారు రాయబారములను జరుపకోరినచో ప్రతికూల ప్రచారమును జరుపగూడదు. ప్రచారమును జరుపనోపుచో రాయబారములను జరుపగూడదు.

గాంధిగారి ఉపవాసమువలన కలుగుదుష్ఫలితము

గాంధిగారి ఉపవాసమువలన గాంధిగారి పక్షమువారు దేశమునందంతటను అస్పృశ్యులను బలాత్కార పరచెదరను విషయమును గాంధిగారికి తెలిసినను తెలియకపోయినను దీనివలన నిట్టి దుష్ఫలితము కలుగుట నిశ్చయము. గాంధిగారు నిరశన దీక్షను బూనుటవలన దేశమునందు హిందువులకును అస్పృశ్యులకును పరస్పరద్వేష మధికమగును. దేశమునందు పాశవికరములగు విప్లవశక్తులు చెలరేగును. కావున గాంధిగారీ అవరములను విశోధింప గోరినచో ఈ ప్రతిమను గూర్చి మరల నాలోచింపవలసి యుండును.

నేను నావర్గమువారిని హిందువులకు వశపరుప జాలను

ఈ సమస్యనుగూర్చి నా కడపటి యభిప్రాయమును నేనిదివరకే తెలిపితిని గాని మహాత్ముని సూచనలనుగూర్చి మరల నాలోచించుటకు నా కెట్టి అభ్యంతరమును లేదుగాని నావర్గమువారిని కాలుచేతులు బంధించి సవర్ణ హిందువులకు వశపరచుటకు నే నెన్నటికిని సమ్మతింపజాలను గాన మహాత్ముడు ప్రాణములను వదలుటకు సమ్మతింపవలసిన యుక్తిని మహాత్ముడు నాకు కలుగజేయగూడదు.

నెల్లూరు ఆదిమాంధ్రులసభ

సమిష్టి నియోజకవర్గ తీర్మానము

ఏకగ్రీవముగా అంగీకరించుట

ఆది ఆంధ్రులు హిందూ సంఘమునుండి విడిపోవునటుల ప్రత్యేక నియోజకవర్గముల నేర్పాటుచేయుచు మంత్రివర్గమువారు నొసగిన తీర్మానమును నిరసించుచు హిందూసంఘమునకు ప్రస్తుతసమయమున వాటిల్లనున్న యీ మహావిపత్తునుండి కాపాడుటకై శ్రీ గాంధిమహాత్ముడు చేయదలచిన ఆమరణాంతత్యాగమును కొనియాడుచు ఆది ఆంధ్రులను హిందూసంఘములోనివారే గాన వారికి సమిష్టినియోజకవర్గముల జనసంఖ్య ననుసరించి ఆది ఆంధ్ర ప్రతినిధులసంఖ్య నిర్ణయించుచు ఏర్పాటు చేయవలసినదిగను ప్రత్యేక నియోజకవర్గము లెంతమాత్రమును కూడనివియు మరియు రాజా మూంజీపాక్టువల్ల సంపూర్ణవిశ్వాసము వహించుచున్నామని తీర్మానించుచున్నారు." ఈ తీర్మానము బోడ్డు ముత్త్యాలుగారు బలపరచిరి ఏకగ్రీవముగా అంగీకరించిరి

యం. సి. రాజాగారికి తంతినంపుట

పై తీర్మానము సభాధ్యక్షుడు వైరబోగు సుబ్బయ్యగారు శ్రీయుతయం. సి. రాజాగారికి తంతిద్వారా నంపిరి

ప్రయాగలో దేవాలయప్రవేశము

పెక్కు దేవాలయములలోనికి అస్పృశ్యులను రానిచ్చుట

ప్రయాగలో పెక్కు దేవాలయములలోనికి అస్పృశ్యులను రానిచ్చిరి అలహాబాదులో అస్పృశ్యుల బహిరంగ సభ జరిగెను

బొంబాయి నాయకులు మహాత్ముని సందర్శించుట

మహాత్ముడు మౌనవ్రతమును బూనియుండుటచే మరల సందర్శింతురు.

బొంబాయి నాయకులు హోంమెంబరుతో సంభాషించుట

బొంబాయి నాయకుల ప్రతినిధులగు మథురాదాసు వాసాంజీ కిస్సి, సర్ పురుషోత్తమదాసు, ఎల్. మునిలాలు మెహతా, జి. డి. బిర్లాగార్లు మహాత్ముని సందర్శించుటకు బొంబాయి దొరతనమువారు అనుమతి నిమ్మని వ్రాసినలేఖ వారికి చేరినది. బిర్లాగారు ఉదయముననే బొంబాయికి వచ్చిరి వీరందరును మధ్యాహ్నము పదిగంటలకు హోంమెంబరు కౌన్సిలులో బొంబాయినుండి బయలుదేరి ఎరవాడ చెరసాలకు వెళ్లిరి,

వీరు సాయంకాలము ౫½ గంటలకు ఎరవాడ చెరసాల ద్వారమువద్ద వేచియుండిరి అంతలో జెయిలు సూపరింటెండెంటు మేజరు భాండారిగారు లోపలినుండి వచ్చి వారిని లోపలికి తీసుకొని వెళ్లిరి వారు రాత్రి ౭½ గంటల వరకు లోపలినుండి వెలుపలకు వచ్చిరి.

గాంధిమహాత్ముడు మధ్యాహ్నము మౌనవ్రతమును ప్రారంభించినందున వారడిగిన ప్రశ్నలకు మహాత్ముడు ప్రత్యుత్తరములను వ్రాసి యివ్వవలసివచ్చినది. మధ్యాహ్నము 12 గంటల మౌనవ్రతము ముగియును గాన మేము రేపు మధ్యాహ్నము 12 గంటలకు మహాత్ముని మరల దర్శించెదము నేడు జయిలు సూపరింటెండెంటు అధికారమునకు ప్రతిబంధకమున్న గదిలో సంభాషణలు జరిగినవి మహాత్ముడు ఆరోగ్యముగానే యున్నారు అని ప్రతినిధివర్గమువారు తెలిపిరి [illegible] ప్రకటనను చదివి [illegible] తెలిపిరి

చాపకూడు

హైదరాబాదులో అస్పృశ్యతా నివారణ ముఖ్యమైన కృషి

హైదరాబాదు సంఘసంస్కర్తలు మొన్నటి సోమవారమునాటి రాత్రి త్రూపుబజారు ధర్మశాలలో అఖిల హిందువుల విందు నొకదాని నేర్పాటుచేసిరి. ఈ విందున కన్ని కులములవారును ముఖ్యముగా నిమ్న జాతీయు లనబడువారు నాహ్వానింపబడిరి. మున్నూరుగురు హిందువులు గూడిరి అందేబదిమంది నిమ్నజాతీయులు నుండిరి. కుల విమర్శ లేమియులేక నెల్లరొక కుటుంబ జనమువలె నేకపంక్తిని భుజించిరి. వివిధ పంథావలంబు లయిన సంఘసంస్కర్తలు నచట నున్నవారిలో సగముకంటె నెక్కువ కులములకు జెందినవారు. అందు బ్రాహ్మణులను పలువురుగలరు నిమ్నజాతీయ యువకులు వడ్డనలుజేసిరి యువకులు ఉత్సాహముతో నెల్లరును వంటకముల గురుంచు సమయమున తమ మనోభావముల విస్పష్టముగా ప్రకటించుకొనిరి. ఎల్లరు నస్పృశ్యతా నివారణమునకై చేయబడిన ప్రారంభమునకు గలిగిన జయమునకు గూర్చి తృప్తినొందిరి ధర్మశాల యజమానులు ఈ విందు జరుగుట కంగీకరించుటయు గాలపరివర్తనా శుభచిహ్నము.

విందారగించినవారిలో శ్రీయుతులు లాలచంద్ర లాల్ అద్యసమాజికులు, శ్రీధర నారుచ నాయకు బి. ఎ. బారిష్టర్ రామచంద్ర ఎస్. నాయక్. ఎమ్. ఎ. బారిష్టర్. వినాయక్ రావు వి. ఎ. ఎల్. ఎల్. బి. (లండన్) బారిష్టరు శంకరరావు జోశీగాంకర్ బారిష్టరు, శ్రీనివాసరావుశర్మ బి. ఎ. బారిష్టర్ రామచంద్రరావు మూస్లేకర్ బి. ఎ. ఎల్. ఎల్. బి, శ్రీకిషన్ బారిష్టర్, రామచంద్రరావు అంబు వకీలు హైకోర్టు, విఠల్ రావు దేశపాండే వకీల్ హైకోర్టు, ఆర్. దామోదరరెడ్డి బారిష్టర్, రామవేంద్రరావు లాతూర్కర్ వకీలు హైకోర్టు, కృష్ణశర్మ, బూరుగుల వెంకటేశ్వరరావు, బాలకిషన్ రావు బి. ఎ. బి. ఎల్. డాక్టర్ పాటక్, డాక్టర్ లక్ష్మణరావు బి. ఎ. ఎచ్. సి. మేడేపల్లి మాధవరావు [illegible] ప్రముఖులు.

కెల్లప్పగారి దీక్ష

కేరళమునందున్న గురువాయూరులో 12 తేదీనుండి దేవాలయము నెదుట కెల్లప్పగారు నిరశనవ్రతమును బూనుటకు నిశ్చయించిరి. దేవాలయములోనికి హిందువులలో అన్ని వర్ణములవారిని రానిచ్చువరకు వీరు నిరశనవ్రతము సాగించెదరు.

ఉలోగానే కెల్లప్పగారు మృతినొందు నెడల యీ నిరోధము తొలగువరకును ఒకరి తరువాత నొకరు నిరశనవ్రతమును బూని ప్రాణముల నర్పించుటకు నిశ్చయింపబడెను.

మీరు నిరశనవ్రతమును పూనవలదని మాధవన్ నాయరు ఎం. ఎల్. సి. గారు కెల్లప్పన్ గారికి తంతివార్త నంపిరి

"నేను ప్రతిజ్ఞ యొనర్చినప్పటికంటె నేను పొందిన ఎన్నటికినే అధికమగు మేలు కలుగగలదు చేసినప్పుడు నా సంకల్పమును మార్చుకొనజాలను" అని కెల్లప్పన్ గారు మరల తంతివార్త నంపిరి మాధవన్ నాయరుగారు కేరళ సమాచారములను గాంధి మహాత్మునకును రాజగోపాలాచారిగారికిని తంతివార్తలద్వారా తెలియజేసిరి

శాంతిలాలు, రమేశచంద్రులు

కాలప్పనుగార్ల నిరశనవ్రతము

రాజగోపాలాచారిగారు సేనాపతి

బాపటుగారికి తంతివార్త నంపుట

అహమదాబాదులో శాంతిలాలు అను యువకుడు మహాత్మునితోపాటు నిరశన ప్రాయోపవేశ మొనర్చుటకు దీక్షబూనెను.

విదేశబట్టల నమ్ముచున్న వర్తకులు వాటిని విక్రయించుట పూర్తిగా మానివేయు వరకును నిరశనవ్రతమును బూనుటకు అహమదాబాదులోనే రమేశచంద్ర అను నతడు నిశ్చయించెను. వీరిద్దరునుగూడ 20-వ తేదినుండియే నిరశనవ్రతమును ప్రారంభించెదరు.

"మీరు నిరశనవ్రతమును పూనవద్దు, లేదా కొన్నిరోజులవరకును తాళవలెను" అని సి. రాజగోపాలచారిగారు పూనానుండి చెరసాలలోనున్న సేనాపతి బాపటుగారికి తంతివార్త నంపిరి.

దత్తోహ దుర్వ్యాపారము

ఇందువల్ల యెల్లరకు తెల్యపర్చుడంయేమనగా నేను హనుమకొండ కాపురస్తుడను. నా పినతండ్రి అయిన దాస్యం లక్ష్మయ్యగారు ముద్రిసు కే హాసన్ పర్తి తాలూకా వరంగల్కు నా (౭) వ యేట దత్తత చేసియుంచిరి. లౌకిక్యానుసారముగ నాకు జరుపవలసిన శుభకార్యము లన్నియు నా పెంపుడుతల్లిదండ్రులు నిర్విఘ్నముగ నెరవేర్చిరి. అయనగారి జీవితకాలములోనే నా పెంపుడుతల్లి కొంత స్థిరాస్తిని తనయక్క అయిన నేరెళ్ల యచ్చమ్మగారియిల్లు చేర్చెను. తదనంతరము యీ ప్రజోత్పత్తి సం॥ శ్రావణ బ॥ ౫ లు నన్ను దత్తుచేసికొనిన తండ్రిగారు మరణించిరి మరణానంతరము నా ఆస్తిలో మరికొంత జరాస్తిని పై లచ్చమ్మగారి ఇల్లుచేర్చెను. అందుపై నాకును నా పెంపకపు తల్లికిని వివాదములు జరుగగా కొందరు పెద్దమనుష్యులు పంచులుగా నేర్పడి మాయుభయుల వివాదమును తీర్పుచేసి తెలిసినంతవరకు నగలు జాబితా వేసి నా పెంపకపుతల్లిగారైన వెంకటనాయకమ్మగారి సంతకము తీసికొని, కొందరు సాక్షులు సంతకముచేసిరి ఇప్పుడు నాపోషణలో నేయున్నది. కావున నా దత్తు జనకుల చిరచరాస్తులకు యావత్తుకు నేనుతప్ప ఇతరులెవరును వారసులుగాని హక్కుదారులుగాని కాజాలరు. ఈ ఆస్తులను నా యనుజ్ఞలేనిది యెవరును విక్రయముగాని రహీనుగాని ఇతరవిధముగా అన్యాక్రాంతము చేయజాలరు. కావున ఇట్టి ఆస్తిని యెవరయిన నాయనుమతి లేనిది కొనినట్లైన లేక ఏవిధమైన స్వాధీనము కలిగించికొనినట్లైన అది చెల్లనేరదు, అని ఇందుమూలమున అందరికిని తెలియచేయుడ మగుచున్నది.

హిందూమతములో దత్తునివల్ల గొప్పకుటుంబములుకూడ బహుప్రమాదములలో మునిగియున్న విషయ మతిశయోక్తి గాదు

ఇట్లు

దాస్యం వెంకటప్పయ్య

దత్తపుత్రుడు

దిసెంట్రల్ బ్యాంకుఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము		రూ ౫,౬౬,౦౦,౦౦౦
వసూలయిన	,,	౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు,		౭౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగు బ్యాంకిలో డబ్బుదాచిపెట్టుకొనువారి ఉపయోగార్థము మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతరస్థ ముత్తవు ప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కష్టమర్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుండి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును

వివరములకు **ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు

క్లాక్ టవర్ రోడు, హైదరాబాదు (దక్కను) జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు (దక్కను)

డి స్టార్ ఆఫ ఇండియా

ఏ. అండు జి. అష్యూరెన్సు కంపెని లిమిటెడ్ మదరాసు

ప్రస్తుతపు అవసరములను గురించి ప్రావీణ్యముగల అక్చువరి మ. రా. రా. శ్రీ. కె. బి. మాధవ. ఎం. ఏ. ఎ. ఐ. ఎ. గారొసంగిన అభిప్రాయము.

" బాహుళ్యమగు కర్షక సముదాయము లకును మధ్య తరగతి జనులకును ఇన్షూరెన్సుఆఫీసుల సహాయము గలుగనటువంటి ఇతరప్రజలకు మితవ్యయము ఇన్షూరెన్సును గురించి యుమరణాను మొదలగు ఆవాంఛిత రక్షణపద్ధతులను గురించియు బోధపడవలసిన తరుణముఆసన్నమైయున్నది. కావున డాక్టరు పరీక్షలేక శాస్త్రీయమగు స్వల్పవ్యయ పద్ధతులతో సరియగు ఇండస్ట్రియు ఇన్షూరెన్సులను ఆచరించుటనికి తేవలసిన అవసరమున్నది ,,

స్టార్ పాలసియే యీ అవసరములను పూర్తిచేయుచున్నది

ప్రస్తుతము అశాస్త్రీయముగా పనిచేయు చౌకపాదు ఇన్షూరెన్సుకంపెనీలు అసంఖ్యాకములుగా బయలుదేరి ప్రజలను మోసముచేయుచున్నవి. గణితశాస్త్రవేత్తల (అక్చువరి) యొక్క సహాయము మొదలు లేని యీకంపెనీల బారినుండి తప్పించుకొనుటకుగూడ ప్రజలకు అవసరమైయున్నది.

గవర్నమెంటు సెక్యూరిటీలు 1,00,000, సంవత్సర ఆదాయము 1,50,000

ఎజన్సీ షరతులు మిగుల లాభదాయకములు

వివరములకు. **ఛీఫ్ సెక్రెటరి హనుమకొండ** వారి ఆఫీసుకు వ్రాయుడు.

ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్

హైదరాబాదు దక్కన్

వడ్డీల వివరము

ప్రాం సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	4½%
కాలి సేవింగ్సు బ్యాంకు ఎకౌంటు	4%
కాలి లేక కల్దారు కరెంటుఎకౌంట్లు (జనవరినుండి జూన్ వరకు)	3½%
కల్దారు కరెంటు ఎకౌంట్లు (జూలైనుండి డిసెంబరువరకు)	2%

ఎకౌంట్లు ఒక్కరి పేరనే కాలీలోను కల్దారులోను తెరువవచ్చును.

ఫిక్సెడ్ డిపాజిట్లు తీసుకొనబడును.

ఇతర వివరములు. బ్యాంకునందు తెలుసుకొనవచ్చును.

బ్యాంకు ఉదయం 9 గంటలనుండి తెరచి యుండును.

డి. యస్. శాస్త్రి ఎం. ఏ. సర్ట్. ఎ. ఐ. బి. సెక్రటరీ } ఎస్. ఎమ్. ఎస్. విజయం ఏజంటు

కాట్లు ఋబూలియుతులు ప్రామసరీనోట్లు

అనుకూలమగు షరతులు

క్రొత్తపద్ధతులు, మొదలగు నిబంధనలచే తయారుచేసియున్నాము. ప్రతులు మిగులుటలేదు. ఆలస్యముచేసిన దొరకనేరవు. ధరలు తగ్గించియున్నాము. ౧౦౦ కి రు ౨ లు మాత్రమే.

గోలకొండ పత్రికాలయము,
హైదరాబాదు.

శ్రీకృష్ణాభవను హొటలు

ఆబిద్ బిల్డింగు హైద్రాబాదు

ఇచ్చట మంచి భోజనము ఫలహారములు లభించును ఇష్టమైన ఫలాహారములు దొరకును. ప్రయాణీకులకు సౌకర్యములుగలవు. శ్రేష్ఠమైన పానీయములు మొదలైనవి ఇచ్చట లభించును. కే. యస్. కృష్ణయ్య ప్రొప్రయిటర్

Sree Krishna Bhavan Hotel.

భగవాన్ లాల్ నారాయణజీ అత్తరు వ్యాపారము

మక్లీ కమాన్ హైద్రాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ విదేశీ అత్తరులు తైలము అగరుబత్తీలు కుంకుమపూవు సాయెసబ్బులు జర్దా మొదలనవి అమ్మబడును

గోలకొండ బుక్ డిపో

గ్రంథము	వెల
౧. రజ్జికుల నిర్ణయచంద్రిక	౧-౮-౦
౨. పంచోద్ధరణము	౦-౮-౦
౩. కర్నూలురాజుల వంశావళి	౦-౨-౦
౪. గయోపాఖ్యానము	౦-౬-౦
౫. కృష్ణాలహరి	౦-౨-౦
౬. చారుమినార్ (పద్యములుసచిత్రము)	౦-౪-౦

షరా:— వ్యాపారస్థులకు మంచి కమీషన్ ఇయ్యబడును. వెంటనేవ్రాసి తెప్పించుకొనుడు.

మేనేజర్ గోలకొండబుక్ డిపో
సుల్తాను బజారు హైదరాబాదు దక్కన్

రాజమార్గము

ఆరోగ్యభాగ్యఐశ్వర్యములకు

ఆతంకనిగ్రహ మాత్రలు

దేహము, ఇనుమువలె దృఢముజేసి రక్తమును వర్ధింపజేయును. అజీర్ణమును హరించును. స్నాయువు దౌర్బల్యమును మేహవ్యాధిని తగ్గింపజేయును.

౩౨ మాత్రలుగల డబ్బాకు వెల ౧-౦-౦ ఇతర విశేషములకుగాను కూపే ఉచితముగనే పంపబడును.

కామశాస్త్రము

కోరుకు నేడే వ్రాయుడు.

చిరునామా:—

ఆతంకనిగ్రహఫార్మసి,
26 బ్రాడ్వే మద్రాసు.

ముద్రాలయము

గోలకొండపత్రికా ముద్రాక్షరశాలయందు పలువిధములైన అచ్చుపనులు, క్రొత్తరకపు తెలుగు, ఇంగ్లీషున, అందముగా ముద్రింపబడును. గ్రంథములు, శుభపత్రికలు, కరపత్రములు, రసీదులు ఫారములు, టిక్కెట్లు మొదలగునవియు, బ్లాకుప్రింటింగు, పర్ఫొరేషన్, నంబరింగు, రూలింగు మొదలగుపనులు చేయబడును. ముద్రణావసరములకు తగినట్టి అనుకూలముగా యిచ్చుటసిద్ధముచేయబడును.

గోలకొండ పత్రికా ముద్రాలయము

త్రూపుబజారు, హైదరాబాదు

Reg No [illegible]

Reg No. M. 2185

STAMP

[illegible] Hyderabad [illegible] K. Balakrishna Reddy.